www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 సెప్టెంబరు 2023
5
పశ్చిమ గోదావరి

వాలంటీర్లు ప్రభుత్వానికి గుర్తింపు తేవాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వాలంటీర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తేవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం సరిపల్లి గ్రామ వాలంటీర్లతో ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్‌రాజు క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కుల, మత వర్గ పార్టీలనే తారతమ్యం లేకుండా అర్హులందరికీ అందజేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర వహించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సరిపల్లి గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్నదాతకేదీ 'భరోసా'..!



సాగుచేస్తున్న కౌలురైతులకు అందని రైతుభరోసా సాయం
రెండు జిల్లాలో లక్షా 42 వేల మందికి కౌలుకార్డులు జారీ
17,706 మందికి మాత్రమే సాయం
మిగిలిన లక్షా 25 వేల మంది పరిస్థితి అగమ్యగోచరం
అప్పల ఊబిలో కౌలురైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'సాగు చేసే రైతుకు ప్రభుత్వ అండ లేకుండాపోయింది. వాస్తవ సాగుదారులైన కౌలురైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆరుగాలం కష్టపడి పండిస్తున్న కౌలురైతులకు రైతుభరోసా సొమ్ములు సైతం అందడం లేదు. కౌలుకార్డులు జారీచేసిన రైతులకూ భరోసా ఇవ్వడం లేదు. ఏదో కొద్దిమందికి ఇచ్చి ప్రభుత్వం గొప్పలు చెబుతోందని పలువురు కౌలురైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కౌలుకార్డులు అందుకున్న మరో లక్షా 25 వేలమంది రైతులకూ ఈ సాయం అందడం లేదు. ప్రతిఏటా పెరుగుతున్న సాగుఖర్చులతో వ్యవసాయం భారమై సాగుదారుడైన కౌలురైతులు అప్పల ఊబిలో కూరుకుని కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ ఏడాది కౌలురైతులకు అందించిన రైతుభరోసా లెక్కలు పరిశీలిస్తే అసలు విషయం అర్థమవుతోంది.'

జిల్లా వ్యవసాయం సాగులో 75 శాతం సాగు కౌలురైతులే చేస్తున్నారు. రెండు జిల్లాల్లోనూ దాదాపు మూడులక్షల మంది వరకూ కౌలురైతులున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న కౌలురైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదు. భూములు కౌలుకిచ్చి పట్టణాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న భూయజమానుల జేబుల్లోకి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి. బ్యాంకు రుణాలు, బీమా సొమ్ములు, పంటనష్ట నష్టపరిహారం గానీ, చివరకు ప్రభుత్వం అందించే పిఎం కిసాన్, రైతుభ రోసా సొమ్ములు సైతం కౌలురైతులకు చేరడం లేదు. రైతు సంఘాలు, రైతుల ఆందోళనలతో అరకొరగా రైతుభరోసా అందిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. ఈ ఏడాది వ్యవసాయ సీజన్‌లో ఏలూరు జిల్లాలో 58 వేల మంది కౌలురైతులకు, పశ్చిమ గోదావరి జిల్లాలో 84 వేల మందికి కౌలుకార్డులు జారీచేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. మూడులక్షల మంది కౌలురైతులుండగా సగం మందికి కూడా కౌలుకార్డుల జారీకాలేదు. 2019లో వైసిపి ప్రభుత్వం కౌలుచట్టంలో చేసిన మార్పులు కౌలురైతులకు పెనుశాపంగా మారాయి. భూయజమాని అంగీకారంతోనే కౌలుకార్డులు జారీచేయాలన్న నిబంధనతో కౌలురైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. దీంతో రెండు జిల్లాల్లో లక్షా 42వేల మందికి మాత్రమే కౌలుకార్డులు జారీచేశారు. కౌలుకార్డులు జారీచేసిన కౌలురైతులకైనా న్యాయం చేస్తున్నారా అంటే అదీలేకుండా పోయింది.

కేవలం 17,706 మంది కౌలురైతులకే రైతు భరోసా

నిబంధనల ప్రకారం కౌలుకార్డులు జారీచేసిన కౌలురైతులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి. బ్యాంకుల నుంచి పంటరుణాలు, బీమా, పంట నష్టపరిహారంతోపాటు, రైతుభరోసా వంటి పథకాలన్నింటికీ కౌలుకార్డులు తీసుకున్న రైతులు అర్హులే. ప్రభుత్వం మాత్రం సామాజిక తరగతి వంటి నిబంధనలు తెచ్చి కౌలురైతులకు అన్యాయం చేస్తోంది. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబంధించి గడిచిన సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రభుత్వం కౌలురైతులకు రైతుభరోసా సొమ్ములు విడుదల చేసింది. కౌలురైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్నట్లు నాయకులు తెగ ఉపన్యాసాలు ఊదరగొట్టారు. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమగోదావరి జిల్లాలో 84వేల మందికి కౌలుకార్డులు జారీచేసినట్లు చెబుతున్నారు. రైతుభరోసా లబ్ధిదారులు మాత్రం కేవలం 6,030 మంది కౌలురైతులు మాత్రమే. రూ.4.52 కోట్లు మాత్రమే అందించారు. కౌలుకార్డులు అందుకున్న మరో 78 వేలమంది కౌలురైతులకు రైతుభరోసా అందనే లేదు. ఏలూరు జిల్లాలో 58 వేల మంది కౌలురైతులకు కౌలుకార్డులు జారీచేసినట్లు లెక్కలు చెబుతుండగా, రైతుభరోసా 11,676 మంది కౌలురైతులకు రూ8.76 కోట్లు మాత్రమే అందించారు. ఏలూరు జిల్లాలోనూ ఇంకా 47 వేల మంది కౌలురైతులకు రైతుభరోసా అందలేదు. రెండు జిల్లాల్లో కేవలం 17,706 మంది కౌలురైతులకు రూ.13.28 కోట్లు మాత్రమే రైతుభరోసా సొమ్ములు అందాయి. ఇంకా లక్షా 25 వేల మంది కౌలురైతులకు రైతుభరోసా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఎరువులు, పురుగు మందులు, దుక్కుల ధరలు విపరీతంగా పెరగడంతో సాగుఖర్చులు రైతులకు భారంగా మారిపోయాయి. వరిసాగులో ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడి ఖర్చవుతోంది. ఆరుగాలం కష్టపడినా పెట్టుబడులు కూడా రావడం లేదు. సాగుచేసే కౌలురైతులకు ప్రభుత్వ సాయం కూడా అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలుకార్డులు జారీచేసినా వారికైనా కనీసం రైతుభరోసా అందడం లేదు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సవరణ

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు రూపొందించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి మంగళవారం ఎలక్టోరల్ రోల్స్ - స్పెషల్ సమ్మర్ రివిజన్, మరణాలు, నకిలీ ఎంట్రీలు, అక్రమాలు, ఫిర్యాదుల పరిశీలన, రేషలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, ఎపిక్ కార్డ్ జనరేషన్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డిఆర్ఒ కె.కృష్ణవేణి, ఇఆర్ఒలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి నివేదికలు అందించినట్లు తెలిపారు. నివేదికలు పరిశీలించిన తర్వాత ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరామన్నారు. ఉండి నియోజకవర్గం తప్ప ఎన్నికలకు సంబంధించి ఈ రోల్స్ అప్డేషన్ అన్ని నియోజకవర్గాల్లో పూర్తి చేశామన్నారు. ఓటర్ల సవరణ అనంతరం ఇఆర్ఒ ద్వారా పూర్తి చేస్తామన్నారు. డిఎస్‌సి, పిఎస్‌సి, షిఫ్టింగ్ ఓటర్స్‌ను సిబ్బందితో పరిశీలిస్తున్నామని తెలిపారు. పున్నపరిశీలన వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలో తొలగించిన ప్రతి ఓటునూ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో రేషన్‌లైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్‌లో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఈనెల సమావేశం నిర్వహించి, తుది జాబితాను ఎన్నికల కమిషన్‌కు సమర్పించడం జరుగుతుందని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ కె.కృష్ణవేణి, ఆర్‌డిఒ దాసిరాజు పాల్గొన్నారు.

బడి బయట ఎవరూ ఉండకూడదు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఐదేళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న వారంతా తప్పనిసరిగా బడిలో ఉండాలని, ఏ ఒక్కరూ బయట ఉండకూడదని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి స్పష్టంచేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో వెనుకబడి ఉన్న మండలాల విద్యా శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మానవాభివృద్ధిని సూచించే అంశాల్లో విద్య, వైద్యం కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పది, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు మరలా అడ్మిషన్ కల్పించి మరలా బడిలో చేరి చదువుకునే అవకాశం ఉందన్నారు. అమ్మఒడి, గోరుముద్ద, విద్యాకానుక తదితర ప్రభుత్వ పథకాలన్నీ అమలు వీరందరికీ వర్తిస్తాయన్నారు. ఇప్పటివరకూ పదవ తరగతి, ఇంటర్ మీడియాట్, ఐటిఐ ఫెయిల్ అయిన, మధ్యలో మానేసిన వారిని 4 వేలు మందిని చేర్పించినట్లు తెలిపారు. మిగిలిన బయట ఉన్నవారు 2 వేలు మందిని ఈ నెల 25 లోగా చేర్పించి, నూరు శాతం పూర్తిచేసి పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఆర్ఐఒ బి.చంద్రశేఖర్, డివిఇఒ ఎ.చంద్రమూర్తి, ఎంఇఒ పాల్గొన్నారు.

సముద్రతీరంలో కొబ్బరి, సరివే చెట్ల తొలిగింపు

ముందుస్తు సమాచారం ఇవ్వలేదంటూ మత్స్యకారులు, రైతుల ఆవేదన

యంత్రాలతో కొబ్బరి చెట్లను తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెంసౌత్‌లో సముద్ర తీరంలోని సిఆర్‌జెడ్ భూముల్లో ఉన్న కొబ్బరి, సరివే చెట్లను మంగళవారం తెల్లవారుజాము నుంచి రెవెన్యూ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో మత్సకారులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. సముద్రానికి ఆనుకుని ఉన్న సిఆర్‌జడ్ భూములు సుమారు 25 ఎకరాల్లో రైతులు, మత్స్యకారులు సరివే, కొబ్బరిమొక్కలు నాటుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే వారికి ముందస్తు సమాచారం అందించకుండా డిఎస్‌పి రవి మనోహరాచారి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ యంత్రాలతో చెట్లను తొలిగించారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా చెట్లను తొలిగించి ఉపాధిని కొల్లగొట్టారని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతులను చెట్లు తొలగించే ప్రాంతానికి వెళ్లనివ్వకుండా అధికారులు అడ్డుకున్నారు. తరతరాలుగా తాము, తమ కుటుంబ సభ్యులు తీరంలోని భూముల్లో సరివే, కొబ్బరి మొక్కలు నాటి ఉపాధి పొందుతున్నామని, దౌర్జన్యంగా అధికారులు చెట్లను తొలగించడంతో తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో పర్యాటకలను కూడా అనుమతించలేదు.

ఉపాధి లేకుండా చేశారు..

తిరుమాని హైమాపతి, పేరుపాలెం

సముద్రతీరంలో సుమారు ఎకరం భూమిలో మా కుటుంబ సభ్యులు పూర్వం నుంచి సరివే, కొబ్బరి సాగుచేస్తున్నాం. ఆ భూమిలో ఉన్న కొబ్బరి చెట్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే నా ఇద్దరి పిల్లలను పోషిస్తున్నాను. నాకు భర్త, అత్తమామలు లేరు. చెట్లను తొలిగించడంతో మా కుటుంబానికి ఉపాధిలేకుండా చేశారు.

ముందుస్తు సమాచారం ఇవ్వలేదు

తిరుమని శ్రీను, తీర ప్రాంత పరిరక్షణ సమితి సభ్యుడు

అధికారులు చేపట్టిన చెట్ల తొలగింపు వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉంది. దీనిపై వారికి తెలియజేసినా స్పందించలేదు దౌర్జన్యంగా చెట్లను తొలగించారు. కనీసం ముందస్తు సమాచారం ఇవ్వలేదు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

మహిళా బిల్లు పెట్టడం శుభపరిణామం : కొత్తపల్లి

ప్రజాశక్తి - మొగల్తూరు

పార్లమెంటులో ప్రధాని మోడీ మహిళా బిల్లును ప్రవేశపెట్టడం శుభ పరిణామమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మొగల్తూరులో మంగళవారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఎంపీ, చంద్రబాబు నాయుడు నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్న సమయంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టినా సంఖ్యాబలం లేక వీగిపోయిందన్నారు. నేడు ఆ పరిస్థితి తలెత్తదని అన్నారు. దేశంలో మహిళలు ప్రధాని, ముఖ్య మంత్రులుగా సమర్థవంతంగా పనిచేశారని మహిళా బిల్లు ఆమోదం అయితే మహిళా శక్తి వినియోగం కానుందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందన్నారు. అవినీతి జరిగి ఉంటే గత నాలుగున్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ప్రజలంతా ఆరోపిస్తున్నారని తెలిపారు.

చంద్రాజీ

సీనియర్ సిటిజన్స్ కౌన్సిలేషన్ అధికారిగా చంద్రాజీ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని భీమవరం డివిజన్‌కు ట్రిబునల్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిలేషన్ అధికారిగా దాయన చంద్రజీ నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎఎన్ఎస్.సత్యనారాయణ, చిట్టి వెంకయ్య హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకాధికారిగా దాయన చంద్రాజీని నియమించిన కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి ప్రభాకర్‌కు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం, భీమవరం శాఖ అధ్యక్ష కార్యదర్శులు నల్లం వెంకటకృష్ణ నాగేశ్వరరావు, బోనం పాండురంగారావు, డాక్టర్ మట్లపూడి సత్యనారాయణ తాళ్లపూడి గాంధీ, డాక్టర్ కట్రెడ్డి సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.

పగడ్బందీగా రేషనలైజేషన్ పూర్తిచేయాలి

ప్రజాశక్తి - భీమవరం

పొరపాట్లకు తావులేని విధంగా పోలింగ్ స్టేషన్ల రేషన్‌లైజేషన్ ప్రక్రియ పగడ్బందీగా పూర్తిచేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇఆర్‌ఒలతో సమావేశమై పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ అత్యంత ముఖ్యమైందన్నారు. ఒకటికి రెండుసార్లు పరిశీలించిన అనంతరమే పోలింగ్ స్టేషన్ల మార్పులు, చేర్పులు, కొత్తవి ఏర్పాటుపై కచ్చితమైన నివేదికలను సమర్పించాలన్నారు. ఇఆర్‌ఒలు సమర్పించిన నివేదికలను ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి సమర్పించడం జరుగుతుందన్నారు. కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలంటే 1,500 ఓటర్లు ఉండాలని, అలాగే ఇందుకు అనుగుణంగా ఇపి రేషియోను పరిశీలించి కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ దాసిరాజు, పాలకొల్లు నియోజకవర్గ ఇఆర్‌ఒ, డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, ఆచంట నియోజకవర్గం ఇఆర్‌ఒ డ్వామా పీడీ రాజేశ్వరరావు, డిటి సన్యాసిరావు పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఆచంట

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆచంటలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడో రోజు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, నేతలు కేతా మీరయ్య, గణపతి నీడి రాంబాబు, కొండేటి వీరాస్వామి, వెంకటరమణ పాల్గొన్నారు.

పాలకొల్లు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద టిడిపి దీక్షలు 7వ రోజుకు చేరాయి. దీక్షల్లో తెలుగు యువత నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో ఛాంబర్ కళాశాల కరస్పాండెంట్ కలిదిండి రామరాజు పాల్గొన్నారు.

మొగల్తూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ముత్యాలపల్లిలోని గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమాల్లో కొల్లాటి బాలకృష్ణ, అడ్డాల ఏడుకొండలు, దొంగ సత్య నారాయణ, శ్రీను, నాగిడి రాంబాబు పాల్గొన్నారు.

పాలకొల్లు : నిరసన తెలుపున్న టిడిపి నేతలు

భీమవరం రూరల్ : చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడో రోజు కొనసాగాయి. నియోజకవర్గంలోని ఎస్‌సి, ముస్లిం మైనార్టీ, ఎస్‌టి, మహిళా నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్, కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు వారికి మాలలు వేసి దీక్ష ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కందికట్ల జోషి మాట్లాడారు. దీక్షలో ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యళ్ల వెంకటేశ్వరరావు, అనపర్తి కృష్ణప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఉండి : ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ ఓట్లతో గద్దినెక్కిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు సిద్ధం కావాల ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ నాయకులకు ఎంఎల్‌ఎ మంతెన రామరాజు సూచించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ నాయకులు టిడిపి కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, ఎంపీ కనుమూరి రఘు రామకృష్ణంరాజు శ్రేయోభిలాషులైన కొత్తపల్లి నాగరాజు హాజరయ్యారు. వారు మాట్లాడారు. అనంతరం దీక్షాదారులకు ఎంఎల్‌ఎ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ద్వారకాతిరుమల వరకూ పాదయాత్ర

తిమ్మాపురం నుంచి ద్వారకాతిరుమల వరకూ పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయకులకు ఎంఎల్‌ఎ రామరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే జైలు నుంచి బయటికి రావాలని ద్వారకాతిరుమల మండల టిడిపి నాయకులు చేపట్టిన పాదయాత్రకు మద్దతు తెలిపి పాల్గొన్నట్లు తెలిపారు.

ఎంఎల్‌ఎ గ్రంధికి వినతిపత్రం అందజేస్తున్న అగ్రిగోల్డ్ సంఘం నాయకులు

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అగ్రిగోల్డ్ బాధి తులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాసరావుకు నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా జగన్ తమకు న్యాయం చేస్తారని బాధితులు ఆశగా ఎదురు చూస్తున్నారని, మరో ఆరు మాసాల్లో ఎన్నికలు వస్తున్నాయని తమకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితుందరికీ డిపాజిట్లు వడ్డీతో సహా చెల్లించాలని, మృతి చెందిన బాధితుల కుటుంబ సభ్యులకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.పది వేలు, రూ.ఇరవై వేలు డిపాజిట్లు చెల్లిస్తామని కమిటీలు వేసి కొందరికే ఇచ్చారని విమర్శించారు. అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కె.గోపాలకృష్ణ మాట్లాడుతూ తక్షణం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ గౌరవాధ్యక్షులు ఎం.సీతారాంప్రసాద్, సిపిఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఇ - పంట నమోదుకే ఆర్‌బికెలు పరిమితం : రైతు సంఘం

ప్రజాశక్తి - వీరవాసరం

వైసిపి ప్రభుత్వం ప్రచారం చేసినంతగా రైతాంగానికి రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడలేదని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నరసింహమూర్తి విమర్శించారు. యుటిఎఫ్ కార్యాలయం వద్ద రైతు సంఘం మండల కమిటీ సమావేశం మంగళవారం కేతా జ్యోతిబసు అధ్యక్షతన జరిగింది. జుత్తిగ నరసింహ మూర్తి మాట్లాడుతూ ఆర్‌బికెలు ఇ- పంట నమో దుకు, ధాన్యం మిల్లులకు పంపడానికే పరిమి తమయ్యాయన్నారు. రైతుల ధాన్యానికి ఆర్‌బికెల్లోని హెల్పర్లు నిర్ధారించిన తేమకు, మిల్లు వద్ద తేమ శాతానికి వ్యత్యాసం ఎందుకు వస్తుందో అధికారులు తెలపాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తేమ శాతం పేరుతో మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. రైతులు గతంలో అమ్ము కున్నట్టు తమ ధాన్యాన్ని వారి ఇష్టానుసారంగా అమ్ముకునే విధంగా నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధా నాల వల్ల వ్యవ సాయం సంక్షోభంలో పడింద న్నారు. ప్రభుత్వం ప్రకటనలు ఇస్తున్నట్టుగానే ఆర్‌బికెల్లో రైతులకు అన్ని సేవలూ అందిం చాలన్నారు. ఒక్క ఎరువులు మాత్రమే అందు బాటులో ఉంచితే సరిపోదన్నారు. కొన్ని ఆర్‌బికెల తాళాలు కూడా తీయని పరిస్థి తులు ఉన్నా యన్నారు. పంట, మురుగు కాల్వల మరమ్మతుల పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. మండల కార్యదర్శి తాళ్లూరి రాము మాట్లాడుతూ ధాన్యాన్ని మండల పరిధిలో మిల్లులకు మాత్రమే చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో యాళ్లబండి నారాయణమూర్తి, అయినంపూడి బాబూరావు, పి. మృత్యుంజయులు పాల్గొన్నారు.

తాగునీరందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - మొగల్తూరు

తీర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పేరుపాలెం నార్త్‌లోని దేవునితోటలో రూ.25.88 లక్షలతో నిర్మించిన 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఒహెచ్‌ఆర్, ఏటిమొండిలో రూ.38.06 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఒహెచ్‌ఆర్‌ను, నెల్లిపల్లిపాలెంలో రూ.12 లక్షలు మండల పరిషత్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. అనంతరం పేరుపాలెంలోని సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - పాలకొల్లు

మండలంలోని ఉల్లంపర్రు డాక్టర్ సబిత ఉమెన్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు అంతరిక్ష యానంలో నా దేశం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా రెడ్డప్ప వ్యవహరించారు. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందిస్తామని క్లబ్ ప్రెసిడెంట్ పెనుమాక రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ రావాడ సతీష్, ట్రెజరర్ ముత్యాల ప్రదీప్, పాస్ట్ ప్రెసిడెంట్స్ చందక రాము, మద్దాల రాంప్రసాద్, కటారి నాగేంద్రకుమార్, రోటరీ సభ్యులు పొతాబత్తుల సత్యనారాయణ, కానూరి ప్రభాకర్, సిరిగినీడి శ్రీరామ నాగర్జునరావు పాల్గొన్నారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 20వ తేదీ బుధవారం అండర్-14 బాలురు, బాలికలు, అండర్-17 బాలురు, బాలికలకు కొడమంచిలి హైస్కూల్‌లో వాలీబాల్ పోటీలు (సెలక్షన్స్) నిర్వహించనున్నట్లు ఆచంట మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. ఈ పోటీల్లో నియోజకవర్గం నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ వాలీబాల్ పోటీలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి, స్కూల్ పీడీ చిరంజీవి పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులతో ఉత్తమ్ జట్టును ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాలకు 9912829734 సంప్రదించాలని తెలిపారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను వినియోగించుకోండి

ప్రజాశక్తి - ఉండి

జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిఒక్కరికి చేర్చాలని ఉండి మండల సచివాలయాల కన్వీనర్ బులుసు వెంకట రామకృష్ణ అన్నారు. మండలంలోని మహదేవపట్నం గ్రామ సచివాలయం ఆవరణలో వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా బులుసు వెంకట రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించిందని, దీనిలో అన్ని రకాల వైద్య సేవలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి ముదునూరి సుబ్బరాజు, ఎంఎల్‌ఒ దానం విద్యాసాగర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలో గణపవరం, పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 19 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు పి.సంతోష్‌నాయుడు, పి.కిరణ్మయి, కె.ప్రియాంక తెలిపారు. గణపవరం పిహెచ్‌సి పరిధిలో 9, పిప్పర పిహెచ్‌సి పరిధిలో 10 ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీన గణపవరం రెండో సచివాలయం వద్ద స్థానిక ఎంఎల్‌ఎ వాసుబాబు ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో 45 రోజుల పాటు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందిస్తామని చెప్పారు. శిబిరాల్లో రక్తహీనత, మధుమేహం, గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు, దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందించనున్నట్లు తెలిపారు. హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందిస్తామన్నారు. శిబిరాల్లో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారను. ఈ సందర్భంగా తమ వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారిని శిబిరానికి తీసుకొస్తారని చెప్పారు. ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. వైద్య శిబిరాల్లో స్థానిక ఎంఎల్‌ఎతో పాటు ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి, తహశీల్దార్ పి.లక్ష్మి పాల్గొంటారని చెప్పారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి - తణుకు

మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వెంకట నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ఎంతో సంతోషదగ్గ విషయమన్నారు. ఈ బిల్లుతో మహిళల ప్రాధాన్యత పెరుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

భీమవరం రూరల్ : మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సిపిఐ మాజీ ఎంపీ, భారత జాతీయ మహిళా సమాఖ్య మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి గీతాముఖర్జీ పోరాట ఫలితమేనని ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు. కేంద్ర కేబినెట్ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తూ మంగళవారం భీమవరం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో తొలుత పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, బిల్లు చట్టరూపం దాల్చడానికి జీవితాంతం శ్రమించిన గీతాము ఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సమాఖ్య నాయకులు జి.మరియమ్మ, జి.శ్వేత, బి.హారిక, బి.స్వర్ణలత, కె.బ్లెస్సీ, కె.గ్రేసీ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజుకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఆచంట

వైసిపి జిల్లా అధ్యక్షులు, ఆచంట ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజును పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచంట మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ మాట్లాడుతూ దేవుని ఆశీస్సులతో ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచులు కోటా సరోజినీ వెంకటేశ్వరరావు, గణేశుల శేషవాణి సుబ్బారావు, నేతలు నల్లూరి శరత్ చంద్ర, మట్టా ఆనంద్‌కుమార్, కుక్కల కిరణ్ అప్పారావు ఉన్నారు.

ఎస్‌సి వర్గీకరణ కోరుతూ రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - ఆచంట

పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కాసా ఇస్సాకు డిమాండ్ చేశారు. మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆచంట నియోజకవర్గ స్థాయిలో ఎంఆర్‌పిఎస్ రిలే నిరాహార దీక్షలు మంగళవారం కొనసాగాయి. ఈ దీక్షలో పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామం నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఇస్సాకు మాట్లాడుతూ వంద రోజుల్లో ఎస్‌సి వర్గీకరణ చేస్తామన్న బిజెపి ప్రభుత్వం మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోవడం మాదిగలను మోసం చేయడమేనన్నారు.

నేరాలు - ఘోరాలు

కట్నం వేధింపులతో మహిళ ఆత్మహత్య

భీమవరం రూరల్ : కట్నం వేధింపులు తట్టుకోలేక ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. సిఐ అడబాల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..కృష్ణాజిల్లా కత్తివెన్ను మండలం గ్రామానికి చెందిన తిరుమణి వీరబాబుకు కాళ్ల మండలం బొడ్డు యమునకు రెండేళ్ల క్రితం పెద్దల సమక్షంలో కట్న కానుకలు ఇచ్చి వివాహం చేశారు. వీరబాబు, యమునా ఉపాధి నిమిత్తం ఆరు నెలల క్రితం భీమవరం వచ్చి స్థానిక మూడో వార్డులో అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అదనపు కట్నం కావాలని వీరబాబు యమునను వేధించడంతో వేధింపులు భరించలేక మంగళవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సంఘటనా స్థలానికి ఎస్‌పి రవిప్రకాష్, డిఎస్‌పి శ్రీనాథ్ చేరుకుని పరిశీలించారు. వీరికి ఒక ఏడాది బాబు ఉన్నాడు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నేడు శాస్త్రవేత్త ఎఎస్.రావు జయంతి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

గొప్ప శాస్త్రవేత్తల్లో ఒకరైన ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త, హైదరాబాద్ ఇసిఐఎల్ ఫౌండర్ డాక్టర్ ఎఎస్.రావు 109వ జయంతి కార్యక్రమం ఈ నెల 20వ తేదీ మోగల్లులో నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎఎస్.రావు దేశ స్వావలంభన కోసం నిరంతరం పరితపించిన గొప్ప నిస్వార్థ దేశ భక్తుడని పేర్కొన్నారు. మోగల్లు గ్రామంలో జన్మించిన ఆయన పేదరికంతోనే బెనారస్ యూనివర్శిటీలో విద్య అభ్యసించారని తిలిపారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త హోమీబాబ నేతృత్వంలో గొప్ప శాస్త్రవేత్తగ రూపొంది ఇసిఐఎల్ స్థాపనలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. దేశాభివృద్ధికి, వేల మందికి ఉపాధికి మార్గదర్శకులయ్యారన్నారు. నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్ధం, ఉత్తమ విలువలకు, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. విద్యార్థులకు, యువతీ యువకులకు, శాస్త్రవేత్తలకు, భావితరాలకు ఆయన కృషి, జీవితం ఆదర్శమన్నారు. విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజును(ఎఎస్‌ఆర్), గొప్ప శాస్త్రవేత్త అయ్యగారి సాంబశివరావు (ఎఎస్‌ఆర్)ను అందించిన మోగల్లులో, సమీప భీమవరం పట్టణంలో వారిరువురి స్మారకంగ ప్రజా ఉపయోగ స్మారక భవనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాలని, వారిరువురి జీవిత చరిత్రలు పాఠ్యాంశాల్లో చేర్చి స్ఫూర్తినందించాలని కోరారు.

విద్యార్థులకు నగదు పారితోషికం

పాలకోడేరు : న్యూక్లియర్ సైంటిస్ట్, పద్మభూషణ్ డాక్టర్ ఎఎస్.రావు 109వ జయంతి వేడుకలను బుధవారం మోగల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.త్రినాధరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకల్లో హైదరాబాద్‌లోని ఇసిఐఎల్‌లోని సైంటిస్ట్‌లు, ఇసిఐఎల్ రిటైర్డ్ సేల్స్ మేనేజర్ పివిపి.మూర్తిరాజు, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ చిగురుపాటి జయంతి మాణిక్యాలరావు, గ్రామస్తులు పాల్గొంటారని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషికం అందించనున్నట్లు తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో మెప్మా, డిఆర్‌డిఎ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, వార్డు సమైక్య సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాలంటీర్లను, మహిళా గృహ సారధులను భాగస్వాములను చేయాలని చెప్పారు. డ్వాక్రా విఒఎలు, సీసీలు, ఆర్‌పిల పనితీరు మెరుగు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తణుకు

ఏలూరులో ఈ నెల 15, 16వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని స్థానిక మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాష్‌రావు తెలిపారు. అండర్-7 విభాగంలో స్కేటింగ్ ఇన్‌లైన్ పోటీల్లో ఒకటో తరగతికి చెందిన ఎ.శ్రీహరి ప్రకాష్ మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు సాధించాడు. కె.మోహిత్‌రామ్‌కుమార్ రెండు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అండర్-9 విభాగంలో స్కేటింగ్ క్వాడ్ పోటీల్లో మూడో తరగతికి చెందిన కె.ప్రజ్ఞశ్రీ రెండో స్థానంలో వెండి పతకం, మూడు కాంస్య పతకాలు, నాలుగో తరగతికి చెందిన సి.కన్నిక్‌వర్మ రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించినట్లు వివరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను కోచ్ ఎ.భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు.

పతకాలు సాధించిన మాంటిస్సోరి విద్యార్థులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - కాళ్ల

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి అన్నారు. మండలంలోని కోమటిగుంట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహ' ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.సూర్యకుమారి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ జె.వెంకటలక్ష్మి, ఆయా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆచంట : ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతాలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని పెనుమంచిలి సర్పంచి గణేశుల శేషవాణి సుబ్బారావు అన్నారు. మండలంలోని పెనుమంచిలి గ్రామంలో పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే బాలామృతం, పాలు, గుడ్లు, తదితర పోషకాహార పదార్థాలు బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ వంటలు తయారు చేసుకుని ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

విద్యార్థులు దాతలు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జనసేన నాయకులు నిప్పులేటి తారకరామారావు అన్నారు. చాగంటి ఉమా నాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, జనసేన పార్టీ జిల్లా నాయకులు చాగంటి మురళీకృష్ణ (చిన్న) సమకూర్చిన నగదు ప్రోత్సాహకాన్ని మంగళవారం మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న బండి ముత్యాలమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన ఇనుకొండ అనువర్తితకు రూ.2500, మారిబోయిన సాయికిరణ్‌కు రూ.1500, మాధురికి రూ.వెయ్యి నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆచంట

ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే జనసేన ముఖ్య ఉద్దేశమని ఆ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఆచంట గ్రామానికి చెందిన టైలర్ దేవపూజల రామలింగం కొన్ని రోజులు క్రితం పెరాలసిస్ స్ట్రోక్ కారణంగా మంచానికి పరిమితం అయ్యాడు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు జనసేన పార్టీ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు రామలింగాన్ని మంగళవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆచంట మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ కుటుంబానికి రూ .6 వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ఆచంట టౌన్ ప్రెసిడెంట్ నంబూరు విజయ్, ఎంపిటిసి సభ్యులు దాసిరెడ్డి పుణ్యవతి, వైస్ ప్రెసిడెంట్ కడలి శ్రీను, తోట ఆదినారాయణ, సలాది పెద్దిరాజు, నిమ్మన వీరశేఖర్, కాపవరపు రామకృష్ణ, పీతాని లక్ష్మణ్, కుంపట్ల రమేష్, కుంపట్ల సత్యనారాయణ, ఏడిద తేజ విఘ్నేష్, శీలం మణికంఠ, పూసల సుబ్బారావు, సింగంశెట్టి నాగేశ్వరరావు, శ్రీను, వాసు, నరసింహ, మణిబాబు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని దగ్గులూరులో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీలను కేటాయించిందన్నారు. దీనిలో భాగంగా కొన్ని కాలేజీలను కూడా ఈ మధ్యనే సిఎం జగన్ ప్రారంభించారన్నారు. ఈ దగ్గులూరు మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు రూ.470 కోట్లతో చేపట్టినట్లు చెప్పారు. స్థానిక ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ఈ మెడికల్ కాలేజీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఈ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, మకిడి విక్రమ్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి - కాళ్ల

గత 20 ఏళ్ల నుంచి అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు పెన్మత్స నీలాద్రిరాజు అన్నారు. వినాయక చవితి సందర్భంగా కాళ్లకూరులో అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ వైద్యులు పెన్మత్స నీలాద్రిరాజు దంపతులతో వినాయకునికి పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు పెన్మత్స కుమార్‌రాజు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. గత 20 ఏళ్ల నుంచి అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నాగరాజు, గాదిరాజు మురళీ కృష్ణంరాజు, పి.కుమార్ రాజు, వేగేశ్న ఆదిత్య వర్మ, దండు ప్రణవమూర్తిరాజు, వేగేశ్న రవితేజ, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కలవపూడి, ఇస్కలంక, జువ్వలపాలెం, ఏలూరుపాడు, దొడ్డనపూడి, కాళ్ల,పెదఅమిరం, కలవపూడి,గ్రామాల్లో వినాయకుని ప్రతిమలను దర్శించారు.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, చిననింద్రకొలను గ్రామ కాపురస్తులైన గాదిరాజు అర్జునరాజు గారి భార్య దుర్గా చందు అను నా **దాక్యుమెంటు నెంబరు 3215/2022 (SRO),** గణపవరం ఒరిజినల్ దస్తావేజును చిననింద్రకొలను గ్రామం నుండి గణపవరం బ్యాంకుకు వస్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు ఉన్న కవరుతో పాటు పడిపోయినది. కావున దొరికినవారు ఈక్రింది ఫోన్ నంబరుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

దుర్గ చందు
W/o. అర్జునరాజు, చిననింద్రకొలను
నిడమర్రు మండలం, సెల్: 9907724999

మహారాజశ్రీ ఏలూరు ప॥గో॥జిల్లా
1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No.s OP 648/2022, OP 672/2022, OP 676/2022, OP 677/2022, OP 702/2022

Between:
మరడా అనూష వగైరా -పిటీషనర్లు
Vs
ఖుర్షీద్ వగైరా -రెస్పాండెంట్లు

R-1: ఖుర్షీద్, S/o. ఇస్లాం, చేపల లారీ నెం. AP 39 TX 4929, డ్రైవరు C/o. నాగ హనుమాన్ ఫిష్ ప్యాకర్స్, ఏలూరు.

పై నంబర్లు గల గ్రంథములలో మీరు 1వ ప్రతివాదియై వున్నారు. కావున మీరు **ది. 18-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

(By Order 1st ADJ, Eluru)

ఏలూరు తుకారం
అడ్వకేటు, ఏలూరు

పోయినవి

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, చెక్కపల్లి గ్రామ కాపురస్తులు **కాటేపల్లి సీతారామయ్య గారి కుమారుడు కాటేపల్లి రమేష్** ఇచ్చిన ప్రకటన.

నాకు అక్కిరెడ్డిగూడెం, ధర్మాజీగూడెం ఎస్‌బిఐ లో సేవింగ్ బ్యాంక్ అక్కౌంట్‌లు, చెక్ బుక్‌లు కలవు. నా భార్య కాటేపల్లి లక్ష్మి గారికి అక్కిరెడ్డిగూడెం ఎస్‌బిఐ లో సేవింగ్ బ్యాంక్ అక్కౌంట్, చెక్ బుక్ కలవు. నేను ది. 15-09-2023 సాయంత్రం 5 గం॥ల సమయంలో నా ఇంటి నుండి చెక్కపల్లి సెంటర్‌లో ఉన్న జిరాక్స్ షాప్‌కి నా దస్తావేజులు ఫొటోస్టాట్ తీయించుకొనుటకు వెళ్ళగా ఆ దస్తావేజులతో పాటు ఉన్న సంతకాలు కలిగిన నాకు చెందిన 985384 మరియు 985385 అక్కిరెడ్డిగూడెం ఎస్‌బిఐ చెక్కులు రెండు, 412832 మరియు 412833 నెంబరు గల ధర్మాజీగూడెం ఎస్‌బిఐ చెక్కులు రెండు మరియు నా భార్య కాటేపల్లి లక్ష్మి కి చెందిన 184133 నెంబరు గల ఎస్‌బిఐ అక్కిరెడ్డిగూడెం చెక్కు ఒకటి మొత్తం అయిదు ఎస్‌బిఐ చెక్కులు నా బాగ్ నుండి ఎక్కడో దారిలో జారి పడిపోయి కనబడకుండా పోయినవి. నేను వెదికినా అవి దొరకలేదు. ఆ చెక్కులు ఎవరికైనా దొరికిన వాటిని వెంటనే నాకు అందజేయగలరు లేదా నా ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వగలరు.

ముసునూరు — **కాటేపల్లి రమేష్**
ది.20-9-2023 — సెల్: 9177658682

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 263/23

అర్దాల యెస్తేరు రాణి -వాది
మరియు
ముఖమట్ల మరియమ్మ -ప్రతివాది

పై నెంబరులో మీ పై వాది గారు దావా వేయగా, కోర్టు వారి ఆర్డరు ప్రకారం దావా సమన్లు మీకు పంపియున్నారు. మీరు దురుద్దేశ్య పూర్వకముగా కోర్టు వారు పంపిన దావా సమన్లు పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్నచో మీరు **ది. 16-10-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టులో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపర్చుకొనగలరు. లేనిచో మీపై పరోక్షముగా తీర్పు చెప్పబడును.

బిహెచ్.శేషు
తాడేపల్లిగూడెం — వాది తరపు అడ్వకేటు
12-9-2023 — తాడేపల్లిగూడెం

నరసాపురంలో అన్నదానం

నరసాపురం టౌన్ : పట్టణంలోని 27వ వార్డు, కృష్ణబాబు కాలనీకి చెందిన కీర్తిశేషులు లక్కవరపు కరుణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎంఆర్‌పిఎస్ నరసాపురం పట్టణ కార్యదర్శి లక్కవరపు ప్రసాద్ రుస్తుంబాద లెప్రసీ కాలనీలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్ట్ లింక్ చర్చ్ పాస్టర్ ఎస్.కడలయ్య పాల్గొని జ్ఞాపకార్ద కూడిక నిర్వహించి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షాలేమ్, స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు తెన్నేటి సురేష్ మాదిగ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటర్ ఐ.పి. నెం. 14/2022

బిట్వీన్:
కసుకుర్తి పద్మావతి -పిటీషనరు/ పిటీషనరు
వెర్సెస్
కట్టుబోయిన సత్యకుమారి & 3 వగైరాలు -రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో 2వ రెస్పాండెంటు అయిన కట్టుబోయిన వెంకట ఆదిశేషు, S/o. ఆదినారాయణ, హిందూ, 47 సం॥లు, కంప్యూటర్ ఇంజనీర్, డోర్ నెం. 7-11-32, మోకావారిపాలెం, నర్సాపురం టౌన్, పశ్చిమగోదావరి జిల్లా వాస్తవ్యులు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచూ కాలం గడుపుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు అమలు పర్చగలందులకు ఆర్డరు వేసినందున సదరు 2వ రెస్పాండెంటు గారు **ది. 12-10-2023వ తేదీన** పై కోర్టుకు హాజరై తమకు గల ఆక్షేపణలు కోర్టు వార్కి తెలియపర్చుకొనవలయును. స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపర్చుకొనగలరు. అట్లు కాని యెడల మీరు పరోక్షంగా తీర్మానింపబడుదురని యిందుమూలముగా మీకు ఈ పత్రికా ప్రకటన పూర్వకంగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎస్.యన్.తాజుద్దీన్ బాబా
పిటీషనరు/ పిటీషనర్ తరపు న్యాయవాది
తాడేపల్లిగూడెం — తాడేపల్లిగూడెం
తేది4-9-2023 — సెల్: 9949014216

వేలం ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిలు జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. 322/2011 in O.S. 348/2007

Between:
గోళ్ళ యలమందరావు -DHR/వాది
AND
శ్రీ లంకా శ్రీనివాసరావు
శ్రీమతి లంకా రాజేశ్వరి -JDRs/ ప్రతివాద్లు

పై నంబరు గ్రంథములో డిక్రీ బాకీ వసూలు కొరకు JDRs/ ప్రతివాద్లు యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో గల ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 04-10-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. యావన్మంది వేలంపాటలో పాల్గొని పాడుకోవచ్చును. కోర్టు వారి షరతులు వర్తించును.

షెడ్యూలు ఆస్తి వివరము

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రారు యిలాకా ఏలూరు నగరం T.S. No. 1572, పాత అసెస్మెంటు నెంబరు 3294, దాఖలా చ॥గ॥లు 130, అందులో గల పెంకుటిల్లు నెం. 3బి-3-8 కు హద్దులు.
దక్షిణం: శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి తాలూకు ఆస్తి.
తూర్పు: డి.మధుసూదనరావు ఆస్తి.
పడమర: మునిసిపల్ బజారు.
ఉత్తరం: ఆర్.లక్ష్మణరావు ఆస్తి.
ఈ హద్దుల మధ్య సుమారు 130 చ॥గ॥ల ఇంటి స్థలం, అందలి పెంకుటిల్లుతో సహా వేలం వేయబడును.
DHR విలువ: రూ. 2,00,000/-లు
అమీనా విలువ: రూ. 7,50,000/-

ఏలూరు — **E.SRINIVASA BABU**
ది.19-9-2023 — Advocate, Eluru

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1068/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri & others
...Respondents /Defendants
NOTICE
3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the petition to condone the delay of 205 days in filing the L.R. petition. The Honourable court order notice in the above petition to the 3rd proposed party/9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party/9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

Eluru, 13-09-2023.
(As Per Court Orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

విద్యార్థులకు కంటి పరీక్షలు

గణపవరం : మండలంలో కాశిపాడులో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా స్థానిక హైస్కూల్ విద్యార్థులు 109 మందికి వైఎస్‌ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు వాడడం తగ్గించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు నామాల రాజు, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరెడ్డి, ఎఎన్ఎం శివకుమారి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1069/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri & others
...Respondents /Defendants
NOTICE
3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the L.R. petition The Honourable court order notice in the above petition to the 3rd proposed party/9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party/9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

Eluru, 13-09-2023.
(As Per Court Orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1067/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri and Others
...Respondents /Defendants
NOTICE
3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the petition to set a side the abatement in filing the L.R. petition The Honourable court order notice in the above petition to the 3rd proposed party /9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party /9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

(As Per Court Orders)
Eluru, 13-09-2023.
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

మహారాజ శ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 2/2023

బిట్వీన్:
అంబళ్ళ తరుణ్ లక్ష్మీకుమార్ ...పిటీషనరు
మరియు
నిల్ ...రెస్పాండెంటు

యిందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పై పిటీషన్లోని పిటీషనర్ తండ్రి గారైన అంబళ్ళ బుచ్చిబాబు ది.19-11-2020వ తేదిన ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. సదరు బుచ్చిబాబుకు పిటీషనర్ మరియు పిటీషనర్ తల్లి అయిన అంబళ్ళ అరుణ ముఖ్యవారసులు అయివున్నారు. తదుపరి ది.13-03-2021వ తేదిన బుచ్చిబాబు గారి భార్య అయిన అంబళ్ళ అరుణగారు ఇంటిస్టేట్‌గా మరణించియున్నారు. పిటీషనర్ తల్లిదండ్రుల మరణానంతరం పిటీషనర్ మాత్రమే ఏకైక వారసుడు అయివున్నాడు. పిటీషనర్ తండ్రి అయిన బుచ్చిబాబు, ఆయన జీవిత కాలంలో పోస్టల్ డిపార్టుమెంట్‌లో పోస్ట్‌మ్యాన్‌గా పనిచేయుచూ, 4 పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొనియున్నారు. కావున పిటీషనర్ తన తండ్రిగారైన అంబళ్ళ బుచ్చిబాబు గారి యొక్క ఏకైక వారసునిగా డిక్లేర్ చేయవలసినదిగా, తన తండ్రిగారి యొక్క పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల సొమ్ము అయిన రూ.11,49,309/- లు పొందు నిమిత్తముగా తన పేరున సక్సెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయవలసినదిగా శ్రీ కోర్టువారి వద్ద పై నెంబరు సక్సెషన్ ఓ.పి. దాఖలు చేసియున్నారు. సదరు పై తెలిపిన పిటీషనర్ పేరున సక్సెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయుటలో ఎవరికైననూ ఏమైననూ అభ్యంతరములు వున్నయెడల **ది.20-10-2023వ తేదీ ఉదయం 10:30లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరటమైనది.** లేనిచో పై తెలిపిన పిటీషనర్ సదరు మరణించిన శ్రీ అంబళ్ళ బుచ్చిబాబు గారి వారసునిగా భావించి, కోర్టు వారు తగు ఉత్తర్వులను జారీచేయగలరని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నూజివీడు, — **మంకెన నరసింహారావు**
20-9-23 — పిటీషనరు తరుపు న్యాయవాది